నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 - 2023 - 24
ప్రథమ భాష - తెలుగు

తరగతి : 10] **(గరిష్ఠమార్కులు : 20)** **[సమయం : 45 ని॥**

విద్యార్థి పేరు : ..... క్రమ సంఖ్య : .....

I. అవగాహన - ప్రతిస్పందన : (4 మార్కులు)

అ) క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **1 x 4 = 4**

1. చాలాకాలం క్రితం పాటలీపుత్రాన్ని సుదర్శనుడు అనే రాజు పరిపాలించాడు. ఆయన కుమారులు విలాసవంతులై, క్రీడాసక్తులై చదువులేకుండా మూర్ఖుల్లా సంచరించేవారు. వారిని సరైన మార్గంలో పెట్టే ఉద్దేశంతో తన ఆస్థానంలో ఉండే విద్వాంసులను ఆ పనికి వినియోగించదలిచాడు. అప్పుడక్కడ ఉన్న విష్ణుశర్మ ఆ బాధ్యతను చేపట్టి రాజకుమారులకు నీతిశాస్త్రాన్ని నేర్పేందుకు అనువుగా లోక వ్యవహారాన్ని, నడవడికలను జంతువులకు జోడించి పంచతంత్ర కథలు చెప్పాడు.

ప్రశ్నలు :-

అ. సుదర్శనుడు ఎవరు ?

ఆ. రాజకుమారులను సరైన మార్గంలో పెట్టడానికి విష్ణుశర్మ ఏం చేశాడు ?

ఇ. రాజకుమారులు ఎలా ఉండేవారు ?

ఈ. పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (12 మార్కులు)

ఆ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **2 x 2 = 4**

2. "సముద్ర లంఘనం" పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను రాయండి.
3. "కథ" ప్రక్రియను వివరించండి.

ఇ) క్రింది వానిలో ఒక ప్రశ్నకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానం రాయండి. **1 x 8 = 8**

4. నైతిక విలువలు అంటే ఏమిటి ? మీరు గమనించిన విలువలని పేర్కొనండి.

(లేదా)

హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?

III. భాషాంశాలు : (4 మార్కులు)

ఈ) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **4 x 1 = 4**

5. ఎలుక <u>కలుగు</u>లో దూరింది. (గీత గీసిన పదమునకు పర్యాయపదాలు రాయండి.)
6. 'కనువిప్పు' జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి.
7. ఆరోగ్యమే <u>మహాభాగ్యము</u>. (విగ్రహవాక్యం రాసి సమాసం పేరు రాయండి.)
8. తల్లిదండ్రులను సేవించు సుతులు సుతులు. (అలంకారాన్ని గుర్తించండి.)